# చైతన్య గళం
తెలుగు దిన పత్రిక

సంచిక :177 సంపుటి : 1 హైదరాబాద్ , రంగారెడ్డి, నాగర్ కర్నూల్ , మహబూబ్‌నగర్ బుధవారం 31-7-2024 వెల : .రూ. 5.00




## పెన్షన్ల జాప్యంపై సుప్రీం కోర్టు ఆగ్రహం



### కేంద్రానికి రెండు లక్షలు జరిమానా విధింపు

30, జూలై (చైతన్యగళం)-న్యూఢిల్లీ,

పెన్షన్ల జాప్యంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వన్ ర్యాంక్ వన్ పెన్షన్ పథకం అమలు చేయకపోవడపై కేంద్రంపై సీరియస్ అయ్యింది. భారత సైన్యంలో రీటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్‌లకు చెల్లించే కేంద్రం నిర్ణయం తీసుకోకపోవడంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

-మిగతా 2 లో

# రైతుల ప్రయోజనమే మా ప్రాధాన్యం




- తెలంగాణ రైతులకు తీపి కబురు
- రెండో విడత రుణమాఫీ ప్రారంభం
- లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్
- అర్హులకు లక్షన్నర రుణమాఫీ కింద నిధులు విడుదల
- 6,40,223 మందికి రూ.6190.01 కోట్లు నిధులు విడుదల

30, జూలై (చైతన్యగళం)- హైదరాబాద్,

తెలంగాణ రైతులకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. రైతు ప్రయోజనాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమని, అందుకనే రుణమాఫీ చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కార్పొరేట్ సంస్థల అధిపతులు బ్యాంకులను మోసం చేస్తున్నారన్న ఆయన.. గత పదేళ్లలో కార్పొరేట్ కంపెనీలు రూ.14 లక్షల కోట్లు ఎగవేశాయని చెప్పారు. కానీ, సాగుకోసం బ్యాంకుల నుంచి తెచ్చిన అప్పులు తిరిగి కట్టలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ల రుణాలను మాఫీ చేస్తోందని చెప్పారు. రెండో విడత పంట రుణాల మాఫీ నిధుల విడుదల సందర్భంగా శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రెండో విడత రైతు రుణమాఫీ నిధులు విడుదల చేశారు. ఇప్పటికే రూ.లక్ష ఉన్నవారికి రుణమాఫీ పూర్తి

-మిగతా 2 లో




## బడ్జెట్‌లో రాష్ట్రాల పేర్లు లేకుంటే విస్మరించినట్లు కాదు

- కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఇలాగే ప్రస్తావించారు
- అయినంత మాత్రాన విస్మరించినట్లు కాదు
- నిర్మలాసీతారామన్

30, జూలై (చైతన్యగళం)-న్యూఢిల్లీ,

బడ్జెట్ ప్రసంగంలో 26 రాష్ట్రాల ఊసే లేదని, అంత మాత్రాన ఆ రాష్ట్రాలకు కేటాయింపులు జరపనట్లు కాదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. బడ్జెట్ పై జరిగిన చర్చకు లోక్‌సభలో మంగళవారం ఆమె సమాధానమిచ్చారు. రెండు రాష్ట్రాలకే అధిక కేటాయింపులు చేశామనడం సరికాదన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పారు. గతంలో యూపీఏ పాలనలో రాష్ట్రాకు కేటాయింపుల లెక్కలు వెల్లడించారు. వరుసగా మూడోసారి ఎన్డీయేకు అధికారం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలని, ప్రధాని మోదీపై ప్రజలు మరోసారి విశ్వాసం ఉంచి అధికారం ఇచ్చారన్నారు. 2024-25

-మిగతా 2 లో




## తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్

### హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ మదన్ బి లోకూర్ నియామకం

హైదరాబాద్, తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్ కొత్త చైర్మన్‌గా జస్టిస్ మదన్ భీమ్‌రావు లోకూర్ నియమితులయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన హైకోర్టు సీజేగా, ఆ తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కూడా పనిచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త చైర్మన్‌ను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. ఇంతకు ముందు కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ నరసింహారెడ్డి వ్యవహరించారు. అయితే సుప్రీం కోర్టు సూచనలతో ఆయన రాజీనామా చేశారు.

-మిగతా 2 లో



## తిరిగి సొంతగూటికి గద్వాల ఎమ్మెల్యే

### అదేబాటలో తెల్లం వెంకట్రావ్ ఉన్నట్లు ప్రచారం

హైదరాబాద్,

తెలంగాణలో రాజకీయాలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. సహజంగానే విపక్ష పార్టీ నుంచి అధికార పార్టీలోకి ఎమ్మెల్యేలు, ఎంపీలు జంప్ అవుతుంటారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత

-మిగతా 2 లో



## ప్రజాప్రభుత్వంలో రైతు రుణమాఫీ దేశచరిత్రలోనే రికార్డు


### తెలంగాణ రైతుల పట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్న టీపీసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్

హైదరాబాద్ 30, జూలై (చైతన్యగళం)

స్వతంత్ర భారత చరిత్రలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం తలపెట్టలేనంత పెద్ద మొత్తంలో రైతులకు రుణమాఫీ చేస్తూ తెలంగాణ ప్రజాప్రభుత్వం రికార్డు నెలకొల్పిందని తెలంగాణ పీసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ అన్నారు.తొలి విడతలో రూ.1లక్షలోపు రుణాలు మాఫీ, రెండో విడతలో రూ.1.50లక్షల లోపు రుణాల మాఫీ కింద 12 రోజుల వ్యవధిలోనే లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.12,224 కోట్లను జమ చేశామని బాలాజీ సింగ్ తెలిపారు.మాట ఇచ్చిన విధంగా ఆగస్టులోనే మూడో విడత చేపట్టి మొత్తం రూ.31వేల కోట్ల రుణమాఫీ ప్రక్రియను పూర్తిచేస్తామని ఆయన తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రం కూడా ఇంత స్వల్ప వ్యవధిలో ఇంత పెద్ద మొత్తంలో రైతులకు రుణమాఫీ చేయలేదని, ఆ ఘనత తెలంగాణ ప్రజాప్రభుత్వానికే దక్కడం

-మిగతా 2 లో

# బిఆర్ఎస్ కొత్త డ్రామాలకు తెర






- ఎమ్మెల్యేల యూటర్న్ అంటూ ప్రచారం
- అలాంటిదేమీ లేదు..మరికొందరు చేరుతారు
- మంత్రులు పొంగులేటి, కోమటిరెడ్డిల ధీమా
- బిఆర్ఎస్ డ్రామాలను నమ్మరన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

30, జూలై (చైతన్యగళం)-హైదరాబాద్,

ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ వైపు వెళ్లడం లేదని.. అదంతా గులాబీ నేతలు చేసుకుంటున్నా ప్రచారమేనని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంటకటరెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. ఇదంతా బిఆర్ఎస్ ఆడుతున్న డ్రామాలని అన్నారు. తమ ఎమ్మెల్యేలు జారి పోవడంతో కొత్త డ్రామాలకు తెరలేపారని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఎక్కడికి పోరని మంత్రి పొంగులేటి తేల్చిచెప్పారు. మంగళవారం నాడు అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. పాత పరిచయం కాబట్టి కలసి ఉంటారని అన్నారు. తమ దగ్గరకి వచ్చిన నేతలు ఎవరు ఇబ్బంది కలగకుండా ఉంటారని చెప్పారు. తమ దగ్గర ప్రేమ రాజకీయాలు ఉంటాయని అన్నారు. ఎవరు ఎక్కడికి పోరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు..తిరిగి



-మిగతా 2 లో



## డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌కు ఊరట

### గత ప్రభుత్వ కేసులపై విచారణ నిలిపివేత

అమరావతి,

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై వైసీపీ ప్రభుత్వం పెట్టిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గతంలో గ్రామ వార్డు సచివాలయ వలంటీర్లపై పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని వైసీపీ కేసు పెట్టింది అయితే ఈ కేసుపై గుంటూరు కోర్టు మంగళవారం నాడు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పవన్ తరఫు

-మిగతా 2 లో

# రైతుల ప్రయోజనమే మా ప్రాధాన్యం

(మొదటి తరువాయి)

చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6,40,223 మందికి రూ.6190.01 కోట్లు నిధులు విడుదల చేశారు. మూడో విడత కింద 17, 75, 235 మంది రైతులకు రూ.12,224.98కోట్లు విడుదల చేశారు. రాజకీయ ప్రయోజనం కాదు... రైతు ప్రయోజనం ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు సంతోషంగా ఉండాలని 6మే 2022న వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించామని.. గత ప్రభుత్వం 60నెలలు నాలుగు విడతల్లో రూ.లక్ష రుణమాఫీ కూడా పూర్తిచేయలేకపోయారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రూ.25వేల కోట్లు కూడా రుణమాఫీ చేయలేకపోయిందన్నారు. అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణ ప్రభుత్వం ఎలా రుణమాఫీ చేస్తుందని కొందరు మాట్లాడారని.. ఎట్టి పరిస్థితుల్లో రుణమాఫీ చేయాల్సిందేనని ప్రణాళికలు రచించాం.. నిధులు సేకరించామని తెలిపారు నిధుల సమీకరణ చేసి ఇవాళ రెండో విడతలో రూ.6,198కోట్లు ఆరున్నర లక్షల మందికి మేలు జరిగేలా చేస్తున్నామని.. ఇది మా చిత్తశుద్ధి, ఇది మా నిబద్ధత అని ప్రకటించారు. నెహ్రూ ఆనాడు హరిత విప్లవం తీసుకు వచ్చారని.. జై జవాన్, జై కిసాన్ నినాదంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్లిందని రేవంత్ తెలిపారు. పేద రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు అందించేందుకు ఇందిరమ్మ బ్యాంకుల జాతీయకరణ చేశారని.. సోనియమ్మ నేతృత్వంలో ఆనాడు ఆహార భద్రత చట్టం తీసుకువచ్చారని తెలిపారు. ఆనాడు రూ.72వేల కోట్లు రుణాలు మాఫీ చేసి దేశంలో రైతులను ఆదుకుంది



కాంగ్రెస్ అని గుర్తు చేశారు. అప్పుడు .. ఇప్పుడు ఎప్పుడూ కాంగ్రెస్ రైతు పక్షపాతేనన్నారు. నెల తిరిగేలోగా 1.5లక్షల వరకు రైతు రుణమాఫీ చేసి మా చిత్తశుద్ధి నిరూపించుకున్నామని.. అగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేసి రైతులను రుణ విముక్తులను చేస్తామన్నారు. జూలై, ఆగస్టు నెలలు చరిత్రలో లిఖించదగ్గ నెలలు. దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ రికార్డు సృష్టించిందన్నారు. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్దమొత్తంలో రైతు రుణమాఫీ చేయలేదని.. గత బీఆరెస్ ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ఆరునెలల్లో ఆర్థిక మంత్రి రూ.43 వేల కోట్లు వడచెల్లించారని ఆరోపించారు. 12 రోజుల్లోనే రుణమాఫీకి 12వేల కోట్లు సేకరించిన ఆర్థిక మంత్రి, వారి సిబ్బందిని అభినందిస్తున్నానన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున రైతు రుణమాఫీ నిధులు విడుదల చేసేందుకు అసెంబ్లీలోనే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. రైతులు, పంట పొలాలు, పంటలకు సంబంధించిన ఆంశాలతో ఆకర్షణీయం గా ఏర్పాటు చేసిన సభా వేదికపై నుంచి కార్యక్రమం పూర్తి చేశారు. గతంలో అనేక మంది రైతులు సొంత పొలంలోనే పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయారు. ఏ రైతు కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోకూడదనేదే మా విధానం. అందుకే ఇవాళ రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలన్నీ మాఫీ చేశాం. రాష్ట్రంలోని రైతులందరి ఇళ్లల్లో ఇవాళ పండుగ రోజు. సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశాం. రెండో విడతగా రూ.6,190 కోట్లు మాఫీ చేశాం.' అన్నారు. రుణమాఫీ కింద సుమారు 6.4 లక్షల మంది రైతుల ఖాతాల్లో రెండో విడతగా రూ.6,190 కోట్లు జమ చేసింది. తొలి విడతలో 11.34 లక్షల మంది రైతులకు రూ.6,035 కోట్లు విడుదల చేశారు. ఇప్పటి వరకు 17.75 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరింది. రెండు దశల్లో కలిపి రైతుల ఖాతాల్లో రూ.12,225 కోట్లు జమ చేశారు. గత ప్రభుత్వంలో పూర్తిగా మూలనపడ్డ పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన మంత్రి... ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామన్నారు. ఒకే పంటకాలంలో రూ.2 లక్షల మేర రుణమాఫీ చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. ఆయిల్‌పామ్ సరఫరాలో రాబోయే ఐదేళ్లలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ' రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం.

# బిఆర్ఎస్ కొత్త డ్రామాలకు తెర

(మొదటి తరువాయి)

సొంతగూటికి చేరుతున్నారని వస్తున్న వార్తలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. చాంబర్ కు వెళ్లినంత మాత్రానా పార్టీలో చేరినట్లా అని ప్రశ్నించారు. కేటీఆర్ కూడా నా చైర్ దగ్గరకు వచ్చి మాట్లాడారా?. ఆయన కాంగ్రెస్ లో చేరినట్లేనా అని అన్నారు. బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అలాగే కలిసి ఉంటాడు.. ఆయన ఎక్కడికి వెళ్లడు అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గట్టిగా చెప్పారు. జగదీష్ రెడ్డి నేను అన్న మాటలకు ఒప్పుకున్నారు.. సీఎంరేవంత్ రెడ్డి ఫారిన్ వెళ్లే నేను ఉన్నాగా చూసుకోవడానికి .. బీఆర్ ఎస్ నేతలకు నేను చాలు అని వార్నింగ్ ఇచ్చారు. త్వరలో ప్రధానిని కలుస్తా.. రాష్ట్ర రహదారుల కోసం నిధులు అడుగుతా అన్నారు. బీఆర్ ఎస్ ఎత్తేసిన అన్ని వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ఇస్తామన్నారు. ఉప్పల్- నారపల్లి ఫ్లై ఓవర్ కు త్వరలోనే రీ టెండర్ పిలుస్తామన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. వర్షాకాలంలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రోడ్డు మరమ్మత్తు పనులు చేపడతామన్నారు. ఎస్ ఎల్ బీసీ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష పాత చాలా కీలకమైనది.. కేసీఆర్ అసెంబ్లీకి రానప్పుడే ఆ పార్టీపై ఆశలు వదులుకున్నారు. కేసీఆర్ కు ప్రజలమీద ప్రేమ లేదన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ముగ్గురు కలిసి రేవంత్ రెడ్డిని ఓడించలేకపోయారు అని అన్నారు. ఎమ్మెల్యేలు ఎవరు బీఆర్ఎస్ వైపు వెళ్లడం లేదని విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. బీఆర్ఎస్ నేతలు కావాలని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌కు అక్కడి స్థానిక పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలియదని అన్నారు. బీఆర్ఎస్ కావాలనే లీక్‌లు ఇస్తుందని చెప్పారు. కాంగ్రెస్‌లోకి వచ్చిన అందరూ ఎమ్మెల్యేలు పార్టీలోనే ఉంటారని.. బీఆర్ఎస్ నుంచి ఇంకా ఎమ్మెల్యేలు వస్తారని ఆది శ్రీనివాస్ తేల్చిచెప్పారు. తాను కచ్చితంగా మంత్రిని అవుతానని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ శాఖకు మంత్రి అవుతాననేది మాత్రం చెప్పలేనని అన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యేను తానని గుర్తుచేశారు. తనకు మంత్రి పదవి రాకుండా ఎలా ఉంటుందని ప్రశ్నించారు. మంగళవారం నాడు మీడియాతో చిట్ చాట్ చేశారు. రాష్ట్ర జనాభాలో 40శాతం జనాభా హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో ఉన్నారని స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించినట్లేనని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఇదిలావుంటే బిఆర్ఎస్ పార్టీలో బి తొలగించి తిరిగి టి పెట్టే దమ్ముందా అని మాజీ మంత్రి కేటీఆర్‌కు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. డిఎంకె, టిఎంసి లాంటి పార్టీలకు ఒక ఫిలాసఫీ ఉందని బీఆర్ఎస్‌కి ఏ ఫిలాసిఫీ ఉందని ప్రశ్నించారు. అధికారం ఉన్నపుడే బీఆర్ఎస్ కాంగ్రెస్‌ను ఏం చేయలేకపోయిందని.. ఇప్పుడేం చేస్తారని అన్నారు.గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డికి ఓపిక లేదని.. నియోజకవర్గంలో ఆయన చెప్పినట్లు పార్టీ యావత్ ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన మనుషులకు అవకాశాలు ఉండాలి అని అడిగారని.. దానికీ కుడా సరే అన్నామని చెప్పారు. జిల్లాలో బీసీ మహిళా అయిన జెడ్పీ చైర్మన్‌ను ఎక్కడికి రావొద్దన్నారని.. ఆమెను అధికార కార్యక్రమాలకు పిలవద్దు అన్నారని ఇది సాధ్యం కాదని తేల్చి చెప్పామని అన్నారు. మంగళవారం నాడు శ్రీనివాస్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఒక ఎమ్మెల్యే అయి ఉండి పార్టీలో అధికారులపై గ్రిప్ సంపాదించుకోవాలన్నారు. రాష్ట్రంలో పథకాలు అమలు కావడం లేదన్నారని.. అన్నీ చేసి చూపిస్తున్నామని తెలిపారు.

# ప్రజాప్రభుత్వంలో రైతు రుణమాఫీ దేశచరిత్రలోనే రికార్డు



(మొదటి తరువాయి)

గర్వంగా ఉందని బాలాజీ సింగ్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియను రాజకీయ ప్రయోజనాల దృష్టితో చూడబోదని, అన్నదాతలు బాగుండాలన్నదే తమ విధానమని బాలాజీ సింగ్ చెప్పారు. నాటి నెహ్రూ గారి కాలం నుంచీ నేటి రాహుల్ గాంధీ తరం వరకు కాంగ్రెస్ పార్టీ చరిత్రపొడవునా రైతు పక్షపాతిగానే కొనసాగుతోందని ఆయన గుర్తుచేశారు. జులై 18న మొదటి విడతలో 11,34,412 మంది రైతుల ఖాతాల్లో రూ. 6034.96 కోట్లు జమకాగా, జులై 30న రెండవ విడతలో 6,40,223 మంది రైతుల ఖాతాల్లో రూ. 6190.01 కోట్లు జమ అవుతున్నాయి. ఆగస్టు పూర్తయ్యేలోపే చివరిదైన మూడవ విడతలో 17,75,235 మంది రైతుల ఖాతాల్లో రూ.12224.98 కోట్లు జమ చేయడంతో రూ.2లక్షల రుణమాఫీ ప్రక్రియ పూర్తికానుంది బాలాజీ సింగ్ తెలిపారు.

# తిరిగి సొంతగూటికి గద్వాల ఎమ్మెల్యే

(మొదటి తరువాయి)

నుంచి ఇప్పటి వరకూ అలాగే జరిగింది. కానీ, ఇప్పుడు సీన్ రివర్స్ అవుతోంది. బీఆర్ఎస్ ఖాళీ అవుతుందంటూ ఇప్పటివరకు కాంగ్రెస్ నేతలు చేసిన ప్రకటనలకు విరుద్ధంగా పరిస్థితులు ఉన్నాయి. అవును.. బీఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలంతా ఇప్పుడు మళ్లీ సొంతగూటి వైపు చూస్తున్నారట. ఇప్పటికే గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి.. కాంగ్రెస్ వొద్దు బీఆర్ఎస్‌లోనే ఉంటానంటూ రిటర్న్ అయ్యారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన.. ఇప్పుడు మనసు మార్చుకుని సొంత పార్టీలోకి వచ్చేశారు. మంగళవారం నాడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన ఆయన.. తాను మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్తున్నట్లు ప్రకటించారు. అయితే, కృష్ణమోహన్ ఘర్‌వాపసీతో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగలగా.. బీఆర్ఎస్‌లో జోష్ పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటి వరకు పార్టీని వీడి వెళ్లిన మిగతా ఎమ్మెల్యేలను సైతం తిరిగి రిప్పించే ప్రయత్నాలను ముమ్మరం చేసింది బీఆర్ఎస్ అధిష్టానం. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ సైతం మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇవాళ మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని తెల్లం వెంకట్రావ్ కలిశారు. అనంతరం కేటీఆర్‌తో భేటీ అయ్యారు. ఇవాళో రేపో ఆయన కూడా బీఆర్ఎస్‌లోకి పునరాగమనం చేస్తారని గట్టి ప్రచారమే నడుస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 39 స్థానాల్లో మాత్రమే గెలుపొంది.. రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయింది. దీంతో ఆ పార్టీ తరపున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు వరుసగా బీఆర్ఎస్‌ను వీడటం మొదలుపెట్టారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. దాదాపు తొమ్మిది మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరే కాదు.. ఇంకో పది మందికి పైగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతారని, బీఆర్ఎస్‌కు విపక్ష హోదా ఉండని కాంగ్రెస్ నేతలు గట్టి ప్రకటనలే చేశారు.

# పెన్షన్ల జాప్యంపై సుప్రీం కోర్టు ఆగ్రహం

(మొదటి తరువాయి)

వన్‌ర్యాంక్ వన్ పెన్షన్ చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ పక్రియలో ఏళ్ల తరబడి జాప్యం చేస్తోందని మండిపడింది. ఈ క్రమంలో కేంద్రానికి రెండు లక్షలు జరిమానా విధించింది. ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సుప్రీం కోర్టు నవంబర్ 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. లేదంటే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది. పెన్షన్ విషయంలో దాఖలైన పిటిషన్లను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.భారత సైన్యంలో రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు చెల్లించే పెన్షన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోకపోవడంపై భారత సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' పథకం ప్రకారం పింఛను చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ పక్రియలో ఏళ్లతరబడి జాప్యం చేస్తోందని మండిపడింది. ఈ క్రమంలో కేంద్రానికి రూ.2 లక్షల జరిమానా విధించింది. ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సర్వోన్నత న్యాయస్థానం.. నవంబర్ 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. లేదంటే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ క్రమంలో ఏళ్లతరబడి ప్రభుత్వం ఓ నిర్ణయానికి రాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

# బడ్జెట్‌లో రాష్ట్రాల పేర్లు లేకుంటే విస్మరించినట్లు కాదు

(మొదటి తరువాయి)

ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సభలో మాట్లాడిన వారితో పాటు బడ్జెట్ పట్ల ఆసక్తి కనబరిచిన సభ్యులందరికీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్లో లోక్‌సభలో జరిగిన చర్చకు మంగళవారం ఆమె బదులిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో ఈ ప్రభుత్వానికి వరుసగా మూడోసారి అధికారం కట్టబెట్టిన దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. ప్రజలు తమ ప్రభుత్వంపై పెట్టుకున్న విశ్వాసాన్ని నిలుపుకుంటామని, నిలకడైన వృద్ధి రేటుతో ప్రజలే కేంద్రంగా విధానాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా మనమంతా కలిసి పనిచేద్దామని నిర్మలా సీతారామన్ పిలుపు ఇచ్చారు. తాము ద్రవ్యలోటు కట్టడి లక్ష్యానికి అనుగుణంగా సాగుతున్నామని, 2025-26 నాటికి దాన్ని 4.5 శాతం దిగువకు తీసుకువస్తామని చెప్పారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలను బడ్జెట్లో కేంద్రం విస్మరించిందనే ఆరోపణలపై నిర్మలా సీతారామన్ స్పందించారు. బడ్జెట్ ప్రసంగంలో ఓ రాష్ట్రం పేరు ప్రస్తావించలేదంటే ఆ రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదని అర్థం కాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో విపక్షాలు తప్పుడు ప్రచారం సాగిస్తున్నాయని మండిపడ్డారు. గత ఏడాదితో పోలిస్తే ఏ రంగానికీ ప్రస్తుత బడ్జెట్‌లో తక్కువ కేటాయింపులు లేవని చెప్పారు. కొవిడ్ అనంతరం మన ఎకానమీ వేగంగా ఎదుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రా,కర్నాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల పేర్లను ప్రస్తావిస్తూ , ఆయా రాష్ట్రాల కొనసాగుతున్న పనులు, కేటాయింపులను ఉదాహరించారు.

# తెలంగాణ విద్యుత్ విచారణ
## కమిషన్‌కు కొత్త చైర్మన్

(మొదటి తరువాయి)

ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలుకు... యాదాద్రి, భద్రాద్రి సబ్‌క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు తెలంగాణలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై విచారణ చేయడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ కమిషన్ ను ఏర్పాటు చేసింది. చైర్మన్‌గా జస్టిస్ ఎల్.నరసింహారెడ్డిని నియమించారు. విచారణ జరుగుతున్న సమయంలో.. కమిషన్ ఏర్పాటు, దాని చైర్మన్ నిష్పాక్షికతను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. కమిషన్ చైర్మన్‌ను మార్చాలని ఆదేశించింది. అదే సమయంలో విచారణ కమిషన్ ఏర్పాటు నోటిఫికేషన్‌ను సైతం కొట్టేయాలన్న కేసీఆర్ వినతిని పరిగణనలోకి తీసుకోలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో కమిషన్ చైర్మన్ పదవి నుంచి వైదొలగుతున్నట్లు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి తన రాజీనామా లేఖను న్యాయవాది ద్వారా సుప్రీంకోర్టుకు సమర్పించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త చైర్మన్‌ను నియమిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నూతన్ చైర్మన్‌ను నియమించింది.

# డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌కు ఊరట

(మొదటి తరువాయి)



న్యాయవాదులు ఏపీ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. అన్యాయంగా పవన్‌పై గత ప్రభుత్వం కేసు వేసిందని హైకోర్టు దృష్టికి న్యాయవాదులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గుంటూరు కోర్టుకు ఉన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. గత ప్రభుత్వం పలువురిపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు ఇచ్చిన జీవోను ఉపసంహరించుకునే విషయాన్ని పరిశీలిస్తున్నామని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది వాదనను హైకోర్ట్ పరిగణలోకి తీసుకుంది. అప్పటివరకు గుంటూరు కోర్ట్‌లో జరిగే విచారణపై స్టే ఇవ్వాలని పవన్ న్యాయవాదులు కోరారు. దీంతో విచారణను నాలుగు వారాలకు హైకోర్ట్ వాయిదా వేసింది. అప్పటివరకు పవన్‌పై నమోదైన కేసులో తదనంతర చర్యలు నిలిపి వేయాలని హైకోర్ట్ ఆదేశించింది.

## యాచారం మండల మేడిపల్లి గ్రామం లో కుక్కల దాడి లో మృతి చెందిన లేగ దూడ



**యాచారం జులై 30 (చైతన్య గళం):** రంగారెడ్డి జిల్ల యాచారం మండలంలో మేడిపల్లీ గ్రామం బండరాజు రైతు కి చెందిన లేగ దూడ పై వీధి కుక్కలు దాడి చేయడం తో మృతి చెందడం తో రైతు విచారం వ్యక్తం చేస్తున్నారు.. రైతు వ్యవసాయ రంగానికి అనుసద్దానంగా పాడిపశువుల నమ్ముకొని కాలం వెళ్లదీస్తున్నాడు. వ్యవసాయ పొలం వద్ద ఉండే ఆవు దూడల వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేసి పొట్టన పెట్టుకొనడంతో రైతు కన్నీరు మున్నిరుగా వినిపిస్తున్నాడు. దూడలు మృతి చెందడంతో పాలిచ్చే ఆవులు రేపటినుండి పాలు ఇవ్వవని ఆ రైతు మనోవేదనకు గురవుతున్నాడు. వీధి కుక్కలా దాడి నుండి కాపాడాలని అధికారులని వేడుకుంటున్నాడు.

## శంకరకొండ తాండలో ఘనంగా సిత్ల పండుగ



**ఆమనగల్లు జూలై 30 (చైతన్య గళం):** ఆమనగల్లు గిరిజనులు ప్రతి ఏటా పెద్దపుశాల కార్తెలో నిర్వహించుకునే సీత్లాభవాని పండుగను ఆమనగల్ మండలంలోని శంకరకొండ తండాలో గిరిజనులు భక్తి శ్రద్ధలతో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రజలు, పశు పక్ష్యాధులు ఆరోగ్యంగా ఉండాలని, పాడి పంటలు సంవృద్ధిగా పండాలని, వర్షాలు కురవాలని గిరిజన మహిళలు, యువతులు సీత్ల భవానీకి దూప దీప నైవేద్యాలు సమర్పించారు. 7 కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండ్లి రాములు, కాలే మల్లయ్య,జాను,నరేష్,పత్య,సికిందర్, ను,విజయ్ రాథోడ్,పర్శ,తావు,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి. బాబురావు సేవలు ప్రశంసనీయం

### -ఎల్.సి.ఐ.ఎఫ్ కోఆర్డినేటర్ మాజీ గవర్నర్ జి. చెన్న కిషన్ రెడ్డి




**కడ్తాల జూలై 30(చైతన్య గళం):** లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ జి. బాబురావు సేవలు ప్రశంసనీయమని ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ మాజీ గవర్నర్ జి చెన్న కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం కడ్తాల గ్రామంలో బాబురావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కడ్తాల మండలకేంద్రంలోని బస్సు స్టాప్ వద్ద అన్నప్రసాద కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజసేవలో ఇలానే పాలుపంచుకోవాలని కోరారు. సుమారు 450 మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జి. చెన్న కిషన్ రెడ్డి, పి జి డి మరియు లయన్స్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, గంప శీను, దోనాదుల మహేష్, చేగురి వెంకటేష్ , బిచ్చ నాయక్, రాజేందర్ యాదవ్, జుట్టు లక్ష్మయ్య, లియో తరుణ్ కుమార్ గౌడ్, పిఆర్ఓ పాషా పాల్గొన్నారు.

## ద్వి చక్ర వాహనదారులకు శిరస్త్రాణము తప్పనిసరి, వ్యక్తుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం, యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్ దుర్వినియోగం పై






### -రాయలసీమ విశ్వవిద్యాలయము నందు అవగాహన సదస్సు

**కర్నూల్ జులై 30 (చైతన్య గళం):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కు సంబందించిన చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ యస్. మనోహరు, విసి. ఎన్‌టికే నాయక్, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, సిఐ. సెబ్. రాజేంద్ర ప్రసాద్, ఆర్‌టిఓ. రమేశ్, సిడిపిఓ. శారద ఈ రోజు అనగా 30.07.2024 న రాయలసీమ విశ్వవిద్యాలయ నందు అవగాహన నిర్వహించి W.P. లో గౌరవనీయులైన హైకోర్టు Pilqo. 116/2024 తీర్పు ప్రకారం ద్విచక్ర వాహనదారులు రక్షిత శిరస్త్రాణాము (హెల్మెట్) మోటారు వాహనాల చట్టం మరియు దాని క్రింద రూపొందించిన నియమాలు శిక్షపరమైన నిభందనలు మొదలైన వాటి యొక్క దుష్ప్రభావాల గురించి, హెల్మెట్ వాడకం ను టూ వీలర్ నడిపే వారికీ అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాల బారినపడకుండా ఖచ్చితంగా శిరస్త్రాణం ధరించాలన్నారు. వాహనదారుని తో పాటు వారితో ప్రయాణించే వారు కూడా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతిఒక్కరు రహదారి నిబంధనలు పాటించాలన్నారు. మరియు ఈ కార్యక్రమంలో వ్యక్తుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం, యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్ దుర్వినియోగం పై విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ర్యాగింగ్ యొక్క దుష్ప్రభావాల గురించి, విద్యా సంస్థలలో ర్యాగింగ్ నిషేధానికి సంబంధించిన శిక్షాపరమైన నిబంధనలు మరియు ర్యాగింగ్ కు పాల్పడిన వ్యక్తుల పై భారతీయ శిక్షాస్మృతి (IPC) లోని సంబంధిత సెక్షన్ల ప్రకారం వారికి జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించబడతాయి. నేరం యొక్క తీవ్రతను బట్టి శిక్ష పరిమాణం మారుతుంది అని తెలియజేశారు. ర్యాగింగ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన నిర్వహించడం మరియు ర్యాగింగ్‌లో పాల్గొనడంపై శిక్షాస్పద నిబంధనలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థులు ర్యాగింగులో పాల్గొన్న అందుకు ప్రోత్సహించిన వారికి శిక్ష విధించబడును, దీని వల్ల విద్యార్థులకు భవిష్యత్ లో సమస్యలు ఏర్పడును. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రెండవ విడత రుణమాఫీ






### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం జిల్లా జూలై 30 (చైతన్య గళం):** లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి, రుణమాఫీ ఫలాలు మన జిల్లాలోని రైతులకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు,వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఇతర మంత్రులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6 లక్షల 40 వేల మంది రైతులకు సంబంధించి 6 వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు.రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండు విడుతలలో కలిపి మన జిల్లాలో మొత్తం 91 వేల 973 మంది రైతులకు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 57 వేల 857 మంది రైతులలో దాదాపు 51 వేలకు పైగా రైతులకు రూ. 258 కోట్ల 25 లక్షల 75 వేల 451 ల మొత్తం రైతుల ఖాతాలలో జమ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ అన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద మన జిల్లాలో ఉన్న 34 వేల 116 మంది రైతులకు రుణమాఫీ నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని సైతం వచ్చే వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు.రుణమాఫీ పథకం పై రైతులు ఫిర్యాదులను నమోదు చేసుకొని, పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో గ్రీవెన్స్ సెల్ సైతం ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ అన్నారు.రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కలెక్టర్ జిల్లా వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు.అనంతరం వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమావేశమై వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు, క్రొత్త ప్రయత్నాలు చేయాలన్నారు. రైతు వేదికలలో టాయిలెట్లు, ఫర్నిచర్, లైట్లు, ఫ్యాన్లు తదితర అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేస్తామన్నారు. కలెక్టరేట్ ప్రవేశం వద్ద రైతు కుటుంబం, వ్యవసాయ భావనతో పెయింటింగ్ లు వేయించినట్లు, రైతులు, వ్యవసాయానికి ఇచ్చే ప్రాధాన్యత ను దృష్టిలో పెట్టుకొని ఇట్టి పెయింటింగ్ లు వేయించినట్లు కలెక్టర్ అన్నారు. వ్యవసాయ సంబంధ, రైతు అభివృద్ధి, సంక్షేమానికి వ్యవసాయ అధికారులు చేపట్టే చర్యలకు అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి చైర్మన్ నల్లమల వెంకటేశ్వర రావు,జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ, బ్యాంకర్లు,వ్యవసాయ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సీఎన్జి గ్యాస్ ట్యాంకర్ బోల్తా

### -ట్యాంకర్ ఖాళీగా ఉండటంతో తప్పిన పెను ప్రమాదం

**బాలానగర్ జూలై 30(చైతన్య గళం):** బాలానగర్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామ శివారులో నేషనల్ హైవే పై సిఎన్జి గ్యాస్ ట్యాంకర్ మంగళవారం సాయంత్రం బోల్తా పడింది. ట్యాంకర్




ఖాళీగా ఉండడంతో పెను ప్రమాదం నుండి బయటపడినట్లు అయిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా ఎవరికి ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. హైవేపై మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో ఎస్సై తిరుపాజి తమ పోలీస్ సిబ్బంది క్రేన్ సహాయంతో డీసీఎంను రోడ్డుపై నుంచి పక్కకు తప్పించి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# కలెక్టర్ తో మాజీ మంత్రి భేటీ

**-నియోజకవర్గంలో గతంలో మంజూరు అయిన పెండింగ్ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి**

**-సాగునీటి కోసం చేసిన ప్రతిపాదనలు యధావిధిగా చేపట్టాలని విజ్ఞప్తి**



**వనపర్తి జులై 30 (చైతన్య గళం):** మాజీమంత్రి నిరంజన్ రెడ్డి మంగళవారం బి.ఆర్.ఎస్ ప్రజాప్రతినిదులతో కలసి నియోజకవర్గంలోని వివిధ మండలాలలో, జిల్లా కేంద్రములో గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు నిధులు ఉండి ఆగిపోయాయని ఇట్టి పనులను వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా రైతుల విస్తృత ప్రయోజనాలకోసం చేపట్టినసాగునీటికి సంబంధించి పెండింగ్ పనులు ఎటువంటి జాప్యం, మార్పులు లేకుండా యధావిధిగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గణపూర్ మరియు బుద్దారం చెరువులను ప్రత్యేక జి.ఓ ద్వారా 3500నుండి 5000వేల ఆయకట్టుకు ఉపయోగపడే విధంగా ప్రతిపాదనలు చేసి పనులు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో కొన్ని మార్పులు చేస్తూ పనులు కొనసాగిస్తున్నారని దాని వల్ల వేలాది రైతులు నష్టపోయే అవకాశం ఉంటుంది కాబట్టి గత ప్రతిపాదనల ప్రకారమే నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. మామిడిమాడ రిజర్వాయర్ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. కర్నే తాండా కాంట్రాక్టు ఏజెన్సీ ప్రతిపాదించిన విధంగా పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 50కోట్లతో చేపట్టే రామన్నగుట్ట రిజర్వాయర్(D 8. M.J 4) కాశీమ్ నగర్, రేమోద్దుల, అంజనగిరి పరిధిలో పనులకు టెండర్ పిలవాలని విజ్ఞప్తి చేశారు. బుద్రవాగు చెక్ డ్యాం నందు భూములు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా భూములు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.నాగవరం,రాజానగరం పరిధిలో ఉన్న భూములపై దేవాదాయ శాఖ నిషేధిత జి.ఓ ఎత్తివేయాలని కోరారు. సవాయిగుడెం, నాచనహళ్లి మధ్యలో ఉన్న జమ్ములు తాండకు అసంపూర్తి రోడ్డు పనులు పూర్తి చేయాలని కె.ఎల్. ఐ కెనాల్స్ ద్వారా నీళ్ళు వెంటనే విడుదల చేయించేవిధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ కోసం రూ. 5 కోట్లు మొదటివిడత,రెండో విడత రూ 32కోట్లు గత ప్రభుత్వంలో మంజూరయ్యాయని వెంటనే పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో బైపాసు రోడ్ పనులు ప్రారంభించాలని. అగ్రికల్చర్ కాలేజీకి ఒక కోటి 50లక్షలు రూపాయలు మంజూరు అయ్యాయని వెంటనే పనులు చేపట్టాలని ఉన్నాయి వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.వనపర్తి పెబ్బేరు రోడ్ 9కి.మీ ప్రారంభించాలని పాలిటెక్నిక్, నూతన హాస్టల్స్,ప్యాలెస్ ఆధునీకరణ చిట్యాల, పీర్లగుట్ట డబల్ బెడ్ రూమ్స్ దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని, ఎస్.టి సబ్ ప్లాన్ రోడ్స్ పూర్తి చేయాలని అసంపూర్తిగా ఉన్న రోడ్ విస్తరణ పాలిటెక్నిక్ నుండి రామాలయం వరకు చేపట్టాలని అన్నారు. S.D.F నిధులలో 5కోట్లు మాత్రమే ఖర్చు జరిగింది మిగతా 15 కోట్లు నిధులకు సంబంధించినీ పనులు ప్రారంభించాల పెబ్బేరు స్టేడియం పనులు ప్రారంభించాలని టౌన్ హాల్ మిగతా పనులు పూర్తిచేసి ప్రారంభించాలని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వెసైడ్ మార్కెట్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని33/11K.Vని మెడికల్ కళాశాలకు ఏర్పాటు చేయాలనీ డ్రైనేజీలు, పోల్స్ పెబ్బేరు పట్టణంలో మార్చాలనీ రోడ్లవిస్తరణలో ఇళ్ళు కోల్పోయిన వారికి ప్లాట్లు కేటాయించాలనీ పెబ్బేరు నందు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలనీ అమృత్ సంబంధిత పనులు ప్రారంభించాలనీ జిల్లా కలెక్టర్కు మాజీ మంత్రి విజ్ఞప్తి చేశారు .సావధానంగా విన్న కలెక్టర్ గతములో ప్రారంభం అయిన పనుల పట్ల పూర్తి అవగాహన ఉన్నందున పెండింగ్ పనుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ గట్టు యాదవ్, గ్రంధాలయ మాజీ చైర్మన్ బి.లక్ష్మయ్య,మాజీ Z.P.T.Cలు సామ్యనాయక్, రఘుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎద్దుల.కరుణశ్రీ,వైస్ చైర్మన్ కృష్ణస్వామి,మాజీ మార్కెట్ ఛైర్మెన్ లక్ష్మారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి,జగన్నాథం నాయుడు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మాజీ ఎం.పి.పి సేనాపతి, తిరుపతయ్య,పృథ్వి రాజ్,రైతు సమితి నాయకులు గౌడ నాయక్, డెవర్ల.నరసింహ, చంద్రశేఖర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం,రాళ్ళ.కృష్ణయ్య,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, సయ్యద్.జమేల్,సూర్యవంశపు.గిరి, జోహేబ్ హుస్సేన్,చిట్యాల.రాము, ముద్దుసర్ పాల్గొన్నారు.

## ఎస్పీ గిరిధర్ ను మర్యాదపూర్వకంగా కలసిన మాజీ మంత్రి



**వనపర్తి జులై 30 (చైతన్య గళం):** వనపర్తి జిల్లా కొత్త ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన రావుల గిరిధర్ ను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఈ సందర్భంగా మాజీ మంత్రి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను నూతన ఎస్పీకి పరిచయం చేస్తూ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామములో ఇటీవల హత్యకు గురైన బిఆర్ఎస్ నాయకుడు శ్రీధర్ రెడ్డి విషయములో శ్రద్ధతో విచారణ వేగవంతం చేసి నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని మాజీ మంత్రి ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.స్పందించిన ఎస్పీ ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశామని నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే

**-సమాచారమిచ్చిన కాంగ్రెస్ నాయకుడు నందిమల్ల చంద్రమౌళి**



**వనపర్తి జులై 30 (చైతన్య గళం):** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆరవ వార్డు మాలగుట్ట కాలనీలో అనారోగ్యంతో వృద్ధుడు కొంకల కర్రెన్న మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆ కాలనీ కాంగ్రెస్ నాయకుడు నందిమల్ల చంద్రమౌళి వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం నందిమల్ల చంద్రమౌళి ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా నందిమల్ల చంద్రమౌళి మాట్లాడుతూ బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎలాంటి కష్టం వచ్చిన తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల తిరుమలయ్య, కాంగ్రెస్ యువ నాయకులు వడ్ల శివాచారి, నందిమల్ల నిఖిల్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ, అభ్యున్నతికి పోరాటమే శరణ్యం

**-జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి గీత**



**వనపర్తి జులై 30 (చైతన్య గళం):** రక్షణ, అభివృద్ధికి మహిళలు ఐక్యంగా పోరాడాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి గీత, గౌరవ అధ్యక్షురాలు పి కళావతమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం వనపర్తి సిపిఐ ఆఫీసులో జయమ్మ అధ్యక్షతన భారత జాతీయ మహిళా సమాఖ్య వనపర్తి పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడారు. కేంద్రం, రాష్ట్రంలో మహిళలు బాలికలపై హత్యలు అత్యాచారాలు పెరిగిపోయాయని పోరాటాలతోనే కఠిన చట్టాలు ప్రభుత్వం తెస్తుందన్నారు. పసి పిల్లలను మైనర్లు రేప్ చేసి, కఠిన శిక్షణ నుంచి తప్పించుకుంటున్నారని, ప్రభుత్వాలు వారికి కఠిన శిక్షలు పడే మార్గం ఆలోచించాలన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ చట్టం చేసిందని, దాన్నివెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో అన్ని రాజకీయ పార్టీలు మహిళలకు అత్యధిక సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, ఎంపీపీ స్థానాలను కేటాయించాలన్నారు. రాష్ట్రం ప్రకటించిన మహిళకు రూ. 2500 ఇవ్వాలని,రూ. డిస్ట్రిబ్యూటర్ కు నేరుగా రూ. 500 ఇచ్చి సిలిండర్ తీసుకునే సౌకర్యం కలిగించాలన్నారు. ఆర్టీసీలో ఫ్రీ ప్రయాణంపై మహిళలు అవమానాలు అవహేళనలు ఎదుర్కొంటున్నారని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. వనపర్తి లో మహిళా పోలీస్ స్టేషన్ ఉన్నట్లు చాలామంది మహిళలకే తెలియదని, ప్రచారం కల్పించాలన్నారు. వనపర్తి మహిళా శిశు సంక్షేమ కేంద్రానికి వెళ్లే గర్భిణీలు మహిళల పట్ల డాక్టర్లు సిబ్బంది నిర్లక్ష్యంపై చర్య తీసుకోవాలన్నారు. వనపర్తికి కేంద్రం దూరంగా ఉండటంతో గర్భిణీలు ఇబ్బందులు పడుతున్నారని వనపర్తి పట్టణంలో బ్రాంచ్ ఏర్పాటు చేయనున్నారు.వనపర్తి లో మహిళల అవసరాలకు తగ్గట్టు షీ టీములను పెంచాలన్నారు. మహిళా సంఘాల సభ్యత్వంతో నిమిత్తం లేకుండా రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు పావలా వడ్డీకే రుణాలు ఇవ్వాలన్నారు. టైలరింగ్ నేర్చుకున్న మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ఇప్పించాలని, మహిళలకు వృత్తి శిక్షణ ఇవ్వాలన్నారు. మహిళల అభివృద్ధికి, రక్షణకు మొత్తం 14 డిమాండ్లను అమలు చేయాలని తీర్మానం చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి కళావతమ్మ, జయమ్మ, శిరీష, వెంకటమ్మ, జయశ్రీ, భూమిక, కల్పన, ప్రవల్లిక, సునీత, నాగమ్మ, శాంతి, సిపిఐ పట్టణ కమిటీ కార్యదర్శి జే రమేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన అందరి రైతులకు రుణమాఫీ చేయాలి

**-డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా**



**హైదరాబాద్ జూలై 30 (చైతన్య గళం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ శశాంక ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్లు డైరెక్టర్లు పాల్గొన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డైరెక్టర్,కడ్తాల్ ఆమనగల్లు ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏదైతే రైతులకు రుణమాఫీ చేస్తుందో రుణమాఫీ పొందిన రైతుల కుటుంబ సభ్యులలో ఎవరైనా గ్రూప్ 4 ఉద్యోగస్తులు ఉంటే ఆ రైతులకు రుణమాఫీ కావడం లేదు అని తక్షణమే గ్రూప్ ఫోర్ ఉద్యోగస్తుల రైతులకు రుణమాఫీ చేయాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుగా ఉంటే చాలు రుణం తీసుకున్న వారికి ప్రతి ఒక్కరికి రుణం మాఫీ చేసిందని తెలియజేశారు.అదేవిధంగా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అందరికీ రుణమాఫీ చేయాలని ఆయన కోరారు. డిసిసిబి జిల్లా బ్యాంకు ఇంటరాక్ట్ కంప్యూటర్ సర్వర్ గతంలో పూర్తిస్థాయిలో సహకరించిపోవడం వలన మరియు కంప్యూటర్ ఆపరేటర్ కొరత వలన కొందరి రైతుల వివరాలు ఆన్లైన్లో పొందుపరచలేకపోయారు అని అలాంటి రైతులకు కూడా రుణమాఫీ జరగలేదు వారు నిజమైన రైతులు కాబట్టి వారికి కూడా రుణమాఫీ చేయాలని,వారికి సంబంధించిన వివరాలు ఆఫ్లైన్ ద్వారా డిసిసిబి కార్యాలయాలకు పంపించామని ఈ సమాచారాన్ని ప్రభుత్వం తీసుకొని వెంటనే వారికి కూడా రుణమాఫీ వర్తింపజేయాలని కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ ధాత్రి దేవి,డీఈవో గీతారెడ్డి,ఎంబిఎన్ఆర్ డిసిసిబి డైరెక్టర్స్ మంజుల,బక్కన్న యాదవ్,డిసిఎంఎస్ డైరెక్టర్ పాండు,రంగారెడ్డి జిల్లా పిఎసిఎస్ చైర్మన్ మరియు మహబూబ్నగర్ జిల్లా పిఎసిఎస్ చైర్మన్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పండ్ల పంపిణీ



**కుత్బుల్లాపూర్ జులై 30( చైతన్య గళం)** కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన అతిధి ఆహార పథకం లో భాగంగా ఫ్రూట్స్ డే సందర్భంగా వివేకానంద నగర్,నెహ్రూ నగర్ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు అరటి పండ్లను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజులరామారం రావుల శేషగిరి సోదరులు రావుల రాజు( శ్రీకృష్ణదేవరాయలు),రావుల రమణ,పండరి వెంకటేష్,న్యూ లాల్ బహదూర్ నగర్ ప్రెసిడెంట్ ఆకుల ప్రభాకర్ గుప్తా,వైస్ ప్రెసిడెంట్ గడ్డమీది భరత్ కుమార్,చంద్రశేఖర్ రెడ్డి,పవన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం

**-ఎంగలి ప్రసాద్**



**ఆమనగల్ 30, జూలై (చైతన్యగళం):** రెండో విడత రుణమాఫీ చాలా సంతోషాన్ని ఇచ్చింది అని రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతున్నాయి అని వరంగల్ రైతు డిక్లరేషన్ లో చెప్పినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసింది అని ఐ.ఎన్.టీ.యు.సి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్ అన్నారు.డిక్లరేషన్ ప్రకటించినప్పుడు చాలామంది అనుమానాలను వ్యక్తం చేశారు అని బీఆర్ఎస్ లక్ష రూపాయల రుణమాఫీ నాలుగు విడతలుగా చేసింది అని చివరి విడత సగం వదిలేసింది అని సాధ్యం కాదనుకున్నవాళ్లకి కాంగ్రెస్ సర్కార్ రుణమాఫీ చేసి చూపించింది అని ప్రసాద్ పేర్కొన్నారు.